# నన్ను మార్చిన మమత

గడియారం ఎనిమిది గంటలు కొట్టింది...

తెల్లవారిందనిపించింది......

'లేవండీ! మీరు లేవక పోవడం వల్ల ఈవేళ పనులన్నీ ఎలా ఆగిపోయాయో చూస్తున్నారుగా' అంది ఉష నేను సిన్సియర్‌గా నిద్రపోవడం లేదని ఉష గ్రహించింది. హతోస్మి!

'ఇక లేచి తీరవలసిందే' అనుకున్నాను. కాని లేవ బుద్ధికాలేదు.

కొద్దిగా కళ్లు తెరిచి "ఆదివారం కదూ. హాయిగా నిద్రపోనిద్దూ. బంగారు తల్లివి కదూ" అన్నాను. "ఆదివారం కాఫీకి సెలవు రోజు కాదుగా. అప్పుడే ఏడుసార్లు కుంపటి మీంచి దించెయ్యడం, తిరిగి ఉంచడం జరిగాయి. లేవండీ ఎవరేనా చూస్తే బాగుండదూ" అంది ఉష. లేవబోతున్నాను. నేను కొంచం చురుకుగా తెములుతాననుకుందేమో "అన్నట్లు ఈవేళ మీ పుట్టిన రోజు" అంది ఉష

నేను తిరిగి మేనువాల్చి 'అయితే ఇంకేం! ఈవేళ కన్సెషన్. మరోగంట పడుకుని...." అన్నాను ఉత్సాహంగా.

"పుట్టిన రోజున చక్కగా ముస్తాబై ఊరంతా తిరగాలి స్నేహితులతో కలిసి ఇలా మొద్దబ్బాయిలా..." "ఉషా! ముప్ఫై ఏళ్ళ క్రితం, సరిగా ఇదే రోజున సృష్టికర్త చేయకూడని పాడుపని ఒకటి పొరపాటున చేశాడు. ఈ రోజుకి పెద్ద ప్రాముఖ్యం

## 'జ్యేష్ఠ'

అంటకట్టడం బాగుండలేదు" అన్నాను. ఉష విసుగెత్తి చివరి ప్రయత్నం చేసింది. "ఛీ! అవేం మాటలండీ. మీరు నా కోసమే పుట్టారు కదూ! లేవండీ" ఓర్పు విషయంలో స్త్రీ జాతికే పైచేయి. 'ఈ పాడు పెరపంచకాన్ని' అడది కనుక భూదేవి మోస్తోంది. అదే ఎవరేనా మగవాడి నెత్తిన పెడితే వాడు ఈ భూగోళాన్ని ఎట్లోకి విసిరి చేతులు కడుక్కునేవాడే.

ఉషని లోలోపలే అభినందిస్తూ, నా దురదృష్టాన్ని నిందించుకుంటూ లేచాను. ఉష విజయోత్సాహంతో గబగబా నడిచి టూత్ పేస్టు, బ్రష్, నీళ్లూ అన్నీ అమర్చింది......

"అమ్మాయీ! లేచాడమ్మా?" అంటున్నారాయన పేపర్లోంచి తల పైకెత్తి. ఆయన ఉష మేనత్తకొడుకు తోడల్లుడి పినతండ్రికి బావ అవుతారు. ఆయనకి నా అలవాట్లమీద అకారణ మమకారం జనించినట్లుంది. ఎవరిలోనైనా హేళన చేయడానికి తగిన వస్తువు కనిపిస్తే చాలు బెల్లంచుట్టూ చీమలు మూగినట్టు తయారౌతాయి కుశలప్రశ్నలు! "ఏమోయ్! రాజేశ్వరరావ్! మీ కాదివారం ఆఫీసుండి కేవిటి?" ఆయన ఎంతో ఆప్యాయంగా అడిగేరు. ఏమిటా ప్రశ్న! "ఉండ.. ఉండదండి" అన్నాను తర్వాత పడే అశనిపాతం ఏమిటో ఊహించ ప్రయత్నిస్తూ.


"నేనూ అదే అనుకున్నానులే. ఉంటే ఇంత ఆలస్యంగా ఎందుకు లేస్తాడూ అని కూడా అనుకున్నా"అన్నా రాయన. అసలు అనదల్చుకున్నది కొరడాతో కొట్టినట్లు ఎంత నేర్పుగా అంటించాడూ! ఇవన్నీ లెక్కచేస్తే బతికినట్టే.

వీళ్ళ నేర్పు ఇలాగే ఉంటుంది. ఒకతను పంచె కట్టుకున్న తీరు చూస్తే ఎవరికేనా వెంటనే వచ్చే నవ్వొచ్చే మాట వాస్తవమే. కాని ఆ విషయమే సూటిగా ప్రస్తావిస్తే బాగుండదని ఈయనే ఆ అమాయకుణ్ని "నాయనా! నువ్వెప్పుడూ పంచె లే కడతావా? లేక పాంట్లు వేస్తావా" అని అడిగాడు. అతనికీ ప్రశ్నలో ఆంతర్యం బోధపడక "సాధారణంగా పంట్లే వేస్తానండి అన్నీ లాండ్రీలో.. అంటుంటే "నీ పంచె కట్టుకున్న తీరుచూసి నేనూ అదే అనుకున్నాన్లే" అన్నాడీయన. అది విని అందరూ సుఖంగా నవ్వుతున్నారు. ఇప్పుడదే తెలివిని నా మీద ప్రయోగించాడాయన.

ఆయన తన ఉద్యోగనరకపు మధుర స్మృతులు మనోవీధిలో నర్తించగా కొద్దిగా నవ్వేరు. "అప్పుడు మాఆఫీసులోకల్లా నేనే చిన్నవాణ్ణి" అని ప్రారంభించారు. నాకు చిన్ననాటి నుంచీ "బద్ధకావతారం" అనే


## మలబద్ధకము

### మిమ్ము క్రుంగదీయుచున్నదా?




ఔను, మలబద్ధకము చాలా బాధకలిగించు వ్యాధి. అది మిమ్ము క్రుంగదీస్తుంది, మాంద్యం కలిగిస్తుంది, నిరుత్సాహం చేస్తుంది. అయినా కూడా ప్రపంచంలో లక్షలాది ప్రజలు ఒక్కదినం కూడా బాధ పడరేదు. ఇందుకు కారణం అతి సులభమైన, నమ్మకమైన మందు బ్రూక్‌లాక్స్ కనిపెట్టబడింది! రుచికరమైన యీ చాకొలెట్ భేదిమందు, మల విసర్జనం మామూలుగా కలిగించి, మీ శరీరంలోని అపరిశుద్ధమును తీసివేయును. నిద్రకు ముందు ఒక చిన్న ముక్క తీసికొని, దీనివలన కలిగే లాభాన్ని మరునాడు అనుభవించండి. మీరు ఎక్కువ ఉత్సాహంగా, చురుగ్గా, శక్తివంతంగా వుండగలరు, మీరు చాలా మెరుగ్గా కనిపిస్తారు

బ్రూక్‌లాక్స్
మిమ్ము రాత్రికి రాత్రి
సరిదిద్దును

(వెస్ట్ మినిస్టర్ లాబొరేటరీస్ లిమిటెడ్, లండన్ వారి నిర్మాణము)

ఏజెంట్లు:
ఓరియంటల్ మర్కెంటైల్ ఏజెన్సీ,
99 A, ఆర్మీనియన్ వీధి,
మద్రాసు 1

OMA 20

బిరుదు ఉండనే ఉంది. కాని ఆయన ఉప న్యాసపు చురుకుల్ని, చెణుకుల్ని తలుచుకోగానే చురుకుపుట్టి పెరట్లోకి పరుగెత్తాను, దంతధావనపరికర సహితంగా. అక్కడికీ ఏమాత్రం ప్రమత్తతతో ప్రవర్తించినా ఆయన తరుముకొచ్చే ప్రమాదం ఉందని గుర్తించి రాతి మెట్టుమీద కూర్చొని భక్తి ప్రపత్తులతో పళ్లుతోమడం మొదలుపెట్టాను. అంత ఏకాగ్రతతో దంత ధావన చేయడం నా జీవితంలో అపూర్వం. ఏపాత పేపరో చదువుకుంటూ, పళ్లుతోముకోడం నేను సాధారణంగా చేసే పని. అదేమి అదృష్టమో కాని ఆసమయంలో నేను కలల్లో కూడా ద్వేషించే రాజకీయాల మీద ఎక్కడలేని ప్రేమా పుట్టుకొచ్చేది. వార్తలు చదువుతూ ఒళ్లు మరిచేవాణ్ని. అంతర్జాతీయ వ్యవహారాల మధ్య, పళ్లుతోముకోడం ఓ అల్పవిషయమై కూర్చునేది. బ్రష్ నిద్రపోయేది. కాని ఈ రోజున ఆ పెద్ద మనిషి అధర్మమా< అని......

నేను...అంటే మిస్టర్ రాజేశ్వర్రావ్ టూత్ బ్రష్‌తో అలా సతమతమాతుంటే తలుపుసందునుంచి, ఆ దృశ్యాన్ని కనులార గాంచి ఆనందించిన మాస్టర్ రాజేశ్వర్రావ్ మిసెస్ రాజేశ్వరరావ్‌తో ఇలా అంటున్నాడు. "అమ్మా ఈ వేళ మనింట్లో ఓ అనర్థం జరిగింది" అన్నం వారుస్తున్న ఉష "ఏమిట్రా అది?" అంది. "నాన్న శ్రద్ధగా చమటలు కక్కుతూ పళ్లు తోముతున్నాడు. కాస్త ఓవల్టీనేనా ఇయ్యవే" అని, సకాలంలో హెచ్చరించి తన కర్తవ్యం నిర్వహించుకున్నాననే ధీమాతో వాడు దర్జాగా వెళ్లిపోయాడు వీధులు సర్వే చేయడానికి.

వాడు ఈ విషయంలో ఉత్ప్రేక్షు ఎందుకు వాడాలీ అని కోపం వచ్చేసింది. రచయిత అన్న అపకీర్తి నాకు ఉండనే ఉంది. పదిహేనేళ్లనుంచీ. "నీ కథలు పడుతున్నప్పట్నుంచి పత్రికల అమ్మకం తగ్గిపోతోందిరా" అని వాపోతూ ఉంటారు నా మిత్రులు. "అంటే వాటివిలువ హెచ్చిందన్నమాట. పరిమాణం తగ్గిందంటే ప్రమాణం హెచ్చిందని 'అర్థం అది మీకూ తెలుసు" అంటాను. వాళ్లు ఒప్పుకోకపోతేనేం అలాగే అంటూంటాను మరి. దానికేంగాని...'విద్యాసాగర్ కూడా ఓ రచయిత అయిపోతాడన్న ఊహ నా మనస్సులో మెదలడం, నా ఎడంకన్ను అదరడం ఏక కాలంలో జరిగాయి.

"కాఫీ! కాఫీ" అని ఘోషిస్తోంది నాలో ప్రతి అణువూను. ఒక కప్పుతో దేశదుర్భిక్షు హేతువైన ఆ అమృతాన్ని (=ావులేనిది) సేవించి, తడిముఖం తుడుచుకుని రెండోకప్పు పరిగ్రహించ నుద్యుక్తుణ్ణౌతుండగా ఆయన పిలిచారు. పిల్లిలా ఆ గదిలోకి నడిచాను. "నాయనా! నాకు ఆత్మకథ వ్రాసే (May God Forbid!) అదృష్టం పట్టే సూచనలేం కానరావు. కాని నా నియమబద్ధమైన జీవితం మీ అందరికీ మార్గదర్శకం అవుతుందన్న ఆశతో మీ కిష్టం ఉన్నా లేకపోయినా చెప్పేస్తున్నా." అన్నారు. నేను మర్యాదకైనా 'చెప్పండి' అనలేదు. ఇంట్లో వస్తువులంటే చాలా శ్రద్ధ ఉన్నట్లు, ఎంతో బాధ్యత వహిస్తున్నట్లు కాళ్లు తుడుచుకునే పీచునుద్దేశించి "దీన్ని ప్రతీవాళ్లూ తొక్కేయడమే. చూడు ఎలా దుమ్ము కొట్టుకుపోయిందో!" అన్నాను. ఉష కిలారున నవ్వింది అది విని. "అది...అది... కాళ్లు తుడుచుకునేందుకే కొన్నాం. తలగడగా వాడుకునేందుకు కాదు. దుమ్మంతా మీరు తెచ్చిపెట్టిందే" అంది మధ్యమధ్య నవ్వుతూ.

అదేం అదృష్టమో గాని నేను ఇంట్లో ఏ పనిలో వేలుపెట్టినా అది హాస్యాస్పదంగానో, అనర్థదాయకం గానో తయారవుతుంది. నాకీరోజున ఆపీచు యోగక్షేమాల మీద అంత శ్రద్ధ కలగడమేమిటి! ఉష దెప్పి పొడవడానికి వీలు కలిగింది. (నేను ఒకరోజున రాత్రి ఆఫీసుఫైళ్ళమీద "హోం వర్కు" చేస్తూ ఆ బద్ధకంలో కాళ్ళు తుడుచుకునే పీచుమీద తల వాల్చి గుర్రుకొట్టిన మాట నేను కాదనలేను)


నాకు ఏ పనిలోనైనా ఏకాగ్రత సున్న అని ఆయనకు బోధపడి వుంటుంది, తన ఉపన్యాసాన్ని ద్విగుణీకృతోత్సాహంతో కొనసాగించారు. "తెల్లవారు ఝామున నాలుగు గంటలకే లేచేవాణ్ని. గంటలో స్నానాదులు పూర్తయ్యేవి. ఆహా!—ఆ ప్రశాంత నిశాంత సమయంలో ఎంత మధురంగా వుండేది జీవితం—" ఆయన ఆనందం కనపర్చలేక ఉక్కిరి బిక్కిరౌతున్నారు. వెర్రి మేస్టారు అదే చెప్తారు. వేమనా అదే చెప్తాడు. కాని నీతులా నన్ను మార్చేది.

"తలుపుసందుల్లోంచి సూర్యుడు గుచ్చే సూదుల వాడినిబట్టి ఎనిమిది దాటి ఎంతసేపైందో అంచనా వేయ ప్రయత్నించడం "ఆఫీసు ఫైళ్ళు అలా పరిశుభ్రంగా ధవళవర్ణంతో భాసిస్తున్నాయి. ఇంటివద్ద కూడా నిద్రేనటయ్యా!" అని ఆఫీసరు అడగబోయే ప్రశ్నకు పరుపుమీదే సమాధానాన్ని వెతకడానికి కృషి చెయ్యడం, మధ్య మధ్య ఎవరేనా లేపడానికి వస్తే కళ్లు మూసుకుంటూ ఉండడం...వీటిల్లో మజా మీకేం తెలుసులెండి!" అనుకున్నాను.

ఆయన చాలాచాలా చెప్పేరు. 'స్టాప్ వాచీ' చేతిలో ఉంచుకుని తనెలా ఆఫీసుకు వెళ్ళేదీ, ఒక్కక్షణం నిద్రపోకుండా తనెలా పనిచేసిందీ, తనని ఆఫీసరు ఎలా చీవాట్లు పెట్టిందీ ఆయన అభినయంతో సహా వివరించారు...అలా ముప్పై ఏళ్లు క్రమబద్ధంగా పనిచేశారాయన. కర్తవ్య నిర్వహణంలో ఆయన శ్రద్ధాసక్తులు చూసి ఎంతయు సంతసమంది సర్కారువారు బహుమానంగా "ప్రమోషన్" అనేది లేకుండానే ఆయనకు పింఛనిచ్చారు. అదో జాలి గాథ.

హఠాత్తుగా తోకతొక్కిన తాచులా లేచారాయన (కోపం కాదది! తొందర) "అబ్బాయి ఏదో!...మిమ్మల్ని చూడాలనుకున్నాను. చూశాను. మరి వెళ్లాలి. ఇప్పుడే బండి ఉంది?" అన్నారు. "ఆరుగంటలబండి ఉందండి" అన్నాను. "వెళ్లిపోవాలమ్మా. ఏం చేయను" అని ఆయన వెళ్ళిపోయారు...

ఉష వంట ఇంట్లో తన ఆదర్శాలను, లక్షణాలను ఒక్కటి పోనీయకుండా పుట్టిన విద్యాసాగర్‌తో చెప్తోంది. "తాతగారు ఎలా ఉండేవారో విన్నావా? నువ్వుకూడా ఆయనలాగే నాలుగు గంటలకి లేవాలి రోజూను" దానికి వాడు దిగులుపడి ఉండాలి, కాని పైకి మాత్రం "మెలకువ రాదేమో" అన్నాడు. నేను గుండెలు చేత్తో పట్టుకొని వింటున్నాను. "నాన్ననిఅలారం తెంపీసుకోనమందాం. గ్లాసుపట్టు; అన్నం తినగానే మంచినీళ్లు తాగాలి" అంటోంది ఉష. "నాన్న తాగడేం" అని గొణుగుతూనే విద్యగాడు నీళ్లు తాగి లేచాడు.



క్రొత్తగా ప్రవేశపెట్టబడినవి

అందము, పటిష్టముగల ఉక్కు కుర్చీలు.

సరసమైన వెలలో కొనుటకు మమ్ము సంప్రదించండి.

వివరములకు నేడే వ్రాయండి :

# అల్లారాం అండ్ కో,

వెలగలేటివారి వీధి, :- : విజయవాడ - 1.

"క్రొత్త పోర్టూప్ మా.రుతీ సినిమా ఎదురుగా".

# ★ నన్నుమార్చిన మమత ★

ఇప్పుడీ మాతాసుతులు ఏకలక్ష్యంతో ద్విముఖ దండయాత్ర సాగిస్తే ఈ జీవుడు ఓ పట్టాన బైటపడడం అసాధ్యం అని గ్రహించాను. నిన్ననో మారు కూరగాయల మార్కెట్‌కు వెళ్లాలెనంది ఉష. ఈ అవకాశం జారవిడుచుకోకూడదనుకున్నాను. కూరలసంచి తీసుకుని వీధిలో పడ్డాను. ఏకాఎకిని గాంధీ బొమ్మదాకా 'లెఫ్ట్ రైట్' కొట్టి టక్కున ఆగాను—ఏం కూరలు తేవాలి? ఎంతెంత తేవాలి. ఉషకు కోపం తెప్పించగల పుచ్చువంకాయల (ఏరి కోరి ఎన్నిక చేసినవి) కనీసప్రమాణమెంత? విద్య బీరకాయలలో చేదు ఎంతవరకుభరించగలడు?—ఈ ప్రశ్నలు నన్నెదుర్కొన్నాయి ఏం చెయ్యను? ఏడుపొచ్చింది. ఉసూరుమంటూ ఇంటిమొగం పట్టాను.

దారిలో 'వండఘరుడు' తారసిల్లాడు. వాడు చేతికర్ర పైకెత్తి 'గుడ్‌మార్నింగ్ రాజేశ్! ఈవేళ నీ బర్త్‌డేకదూ బెస్ట్‌విషెస్' అన్నాడు. 'టీ పార్టీ చేయమంటాడు కాబోలు దైవమా!' అనుకున్నాను. అప్పుడే నా పర్సు (దాదాపు ఖాళీది) టీలో కరిగిపోవడం నా ఊహాపథంలో మెరిసింది. పీడికెలా తెలిసింది ఈ కరువురోజుకీ, నాపుట్టుకకీగల సంబంధం? వాడు తెగవాగాడు. ఆఖరికి "ఉషని నీఅదృష్టంకొద్దీ సంపాదించుకున్నావురా!" అన్నాడు. వాడు అప్పుడే మా ఇంటిని పావనంచేసి ఉషఇచ్చిన కాఫీసేవించి వస్తున్నాడన్నమాట! దేవాంతకుడు అని సంతోషించాను. వాడు వాచీ చూసుకుని తుపాకిదెబ్బతిన్నవాడిలా "వెళ్తా(నా" అని వెళ్లాడు...విడివడి మరేడకో, వడివడి మరేడకో.

ఇంటికెళ్ళాక ఎక్కడకు దయచేశారు? అని ఉష అడిగితే ఏంసంజాయిషీ ఇచ్చుకోవడం? అందుచేత ఏ యే సినీమాలు ఏ యే హాలుల్లో ఏ యే వారాలలో ఆడుతున్నదీ క్షుణ్ణంగా తెలుసుకుని అవే వల్లిస్తూ ఇంటికెళ్ళాను ఉష మాట్లాడేందుకు వీలులేకుండా 'ఈవేళ మేటినీకి వెళ్దాం' అన్నాను.........

మూడుగంటలకి అశోకాటాకీస్ పరిసరాల్లోగల మురికికాలువ పక్కని నిలబడి ఉండాలని ఉష నిర్ణయం. ఆ మురికికాలువ వెలువరచే సుగంధం ఉత్తేజకరంగా ఉంటుందనీ, ఆ సువాసనే లేకపోతే నేను ఎంతసేపైనా టికెటు తీయకుండా సినీమాకి వచ్చే సీతాకోకచిలుకల సౌందర్యావలోకనంలో మునిగిపోవడం తథ్యమనీ ఉషవిశ్వాసం. నిజం చెప్పాలంటే ఆ మురికికాల్వ ఎంతటిబద్ధకస్తుణ్ణైనా ఉత్సాహపూరితుణ్ణి చేస్తుందనాలి.

నేను ఒంటిగంటన్నరకే తయారయ్యాను. మన దినచర్యలో ఏది వృథాఅనుకుంటామో అదే మనకు సంతోషం, శాంతి ఇస్తుంది. నేను నిత్యం తేనెటీగలా బిజీగా ఉన్నాననుకోండి—అహ అనుకోండి, ఉన్నానని కాదు—అప్పుడు సౌందర్యం మొదలైన వాటిని గురించి ఆలోచించడానికి వ్యవధెక్కడుంటుంది? చిన్న సెంటు సీసా గదిలో గాలిలో ప్రతి అణువునీ సుగంధపూరితం చేస్తుంది. అలాగే ఒక మధురభావం తన చుట్టుపక్కల ఉన్న ప్రతీ ఆలోచననీ తియ్యగా చేస్తుంది. నాపుట్టిన రోజును గూర్చిన ఆలోచనలలో తేలిపోయాను.

నా మొదటిపుట్టినరోజూ-నన్ను చూసి నా తమ్ముళ్లూ, చెల్లెళ్లూ పొందినఆనందం—అరే! వాళ్లప్పటికి పుట్టి ఉండరుగా—ఇలా సమయాన్ని సంహరిస్తున్న సమయంలో ఉష ఏంచేస్తోందో నన్న ఆలోచన వచ్చింది పెరట్లోకి పరుగెత్తాను...ముత్యాలలాంటి నీటిబొట్లు తడిసిన ముంగురులనుంచి రాలుతుంటే లోపలికొస్తోంది ఉష

"ఇంకా నీకు చాలా ఆలశ్యముందన్నమాట! నన్ను బద్ధకస్తుడంటావు"-అన్నాను. ఉష హేళనగా ఇకిలించింది "ఏం తెమిలారండీ! అసలు పని ఉండనే ఉంది"అంది. "ఏమిటది?" అన్నాను. డబ్బండీ! డబ్బు. సినిమాకి డబ్బు అంది నాకు గట్టిగా అరవాలనిపించింది. నెలకి ముప్ఫై రోజులుండాలి కాబోలు ఇరవై ఉంటే చాలదూ. ఇంకా ఆరు రోజుల్దాకా జీతంరాదు.

నేను మొదటిసారిగా క్రమబద్ధంకాని జీవితాన్ని గడిపినందుకు పశ్చాత్తాపపడ్డాను. నియమాలనేవి లేకుండా ఇన్నాళ్లూ బతికినందుకు నన్ను నేను మనసారా తిట్టుకున్నాను. నేను ఇందాకటి బంధువులా తెల్లవారకుండా లేచి ఉంటే ఏ ఎక్స్. జి. వో. కో నాస్నేహాన్ని జ్ఞాపకంచేసి ఐదో పదో సంపాదించడానికి వ్యవధి ఉండేది. సినిమా ప్రోగ్రాం చిత్తైపోయింది విద్యగాడు నిద్రపోతున్నాడు. లేచి ఏం హంగామా చేస్తాడో.

గడియారం మూడు మార్లు మొట్టింది. డబ్బుంటే ఇప్పుడెక్కడ ఉండేవాళ్లం! మురికాల్వ పక్కన 'క్యూ' లో జనసంఖ్యని అంచనా వేస్తూ...వాల్ పోస్టర్లు చదువుతూ...మేకప్‌లో అందాన్ని ఆస్వాదిస్తూ...ఎడిసన్‌ని తల్చుకుంటూ. ఇప్పుడు ఏడుస్తూ ... పుట్టిన రోజుని ఇంత బాధాకరంగా గడుపుతూ...తల ఎత్తడానికి సిగ్గుపడుతూ...ఛీ...

"నేనింతవరకు సాధించిందేమిటి?" డైరీ తీశాను. మొదటి పేజీలో గజిబిజిగా రాసుంది! నా డైరీలు ఎలాగూ లోకానికి ఉపయోగపడవు. ఎందుకంటే నేను మహావ్యక్తిని కాలేను. (నా ఎత్తు అయిదడుగుల రెండంగుళములు మాత్రమే) నామీద నాకే అపూర్వమైన జుగుప్స కలిగింది.

ఆలోచిస్తూ చాపమీద పడుకున్నాను. ఉష ప్రక్కనే కూర్చుంది.

"ఏమండీ! తల నొప్పిగా ఉందా.... అమృతాంజనం రాస్తే ... మాట్లాడరేం... మిమ్మల్నే ... ఓహో అదా ... పోన్లెండీ వెధవ సినీమా...అందుకోసం ఇంత బాధ పడతారా...ఆ సినీమా ఏం బాగుండలేదుట...!" నోరు నొప్పిపుట్టి ఉష మాట్లాడలేదు.

ఉషని చూస్తే జాలి కలిగింది నా దినచర్య అంత వంకరటింకరగా ఉన్నా ఉష ఒక్కనాడూ చీదరించుకోలేదు ఆలస్యంగా లేచి కాఫీ తాగుతూ భోజనం చేసినా ఏం విసుక్కోలేదు...రాత్రి పది గంటలకు స్నానం చేస్తానన్నా వేణ్ణీళ్ళు కాచి ఇచ్చేది...తొమ్మిది గంటలవరకూ నిద్రపోయి ఇప్పుడేం బజారుకెళ్ళను అంటే ఓ చిరునవ్వు నవ్వి పక్కింట్లో అప్పుతెచ్చి అన్నీ ఆఫీసు వేళకు అమర్చేది నా పాలిట దేవత నేను పాడైపోతున్నా నా ఆటలన్నీ సాగనిచ్చింది. కావంటే నేను బాధ పడ్తాననేగా ఇక ఆమె ఇష్టానుసారం కానివ్వాలనుకున్నాను.

"ఇహిహ్హిహీహి! టైం టేబిల్ వంటింట్లో కడతారా!" విద్య నా దినచర్య కాగితాన్ని చూసి నవ్వుతున్నాడు నేను కళ్ళు తెరిచేటప్పటికి నేనే రాత్రి ఆ కాగితం అంటించాను

నిజానికి ఆ టైంటేబిల్ ప్రకారం నేనీపాటికి స్నానాదులు ముగించి న్యూస్ పేపరు చదువుతూ ఉండాలి...ఇంకా మంచం దిగలేదు. "ఇక నేను మారేదేమిటి?" అనుకున్నాను. ఆ ఉద్దేశంతో నిద్రని పొడిగిద్దామనుకుంటున్నాను...

"విద్యా! స్నానం చెయ్యమ్మా!" ఉష అంది. చెయ్యనన్నాడు విద్య. "తప్పు. చూడమ్మా, ఆ కాగితంలో ఏముందీ"

"ఏముంటే నేం. ఇందులో ఆరు గంటలకు లేవాలనుంది. నాన్న ఇంకా లేవలేదు. నాన్న పదింటికి స్నానం చేస్తాడు. నేనూ అప్పుడే..."

నా గుండెలు ఝల్లుమన్నాయి. ఇన్నాళ్ళూ నేను వక్రంగా నడిచి విద్యని కూడా వక్రమార్గంలో నడిపేస్తున్నా. ఇక అలా జరగడానికి వీల్లేదు.

"నాన్నా నువ్వు పావుగంట ఆలస్యంగా లేచావు. పది గుంజీలు తియ్ ఒకటి... రెండూ...ఎనిమిదీ" ఉష నవ్వుతోంది. విద్య గెలుస్తాడని తెలుసు ఉషకి! ★